నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
బుధవారం 05, జూన్ 2024 పేజీలు: 04



# పాలకుర్తి ప్రజలకు పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-జూన్ 04:

ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో వెలువడిన ఫలితాల్లో భాగంగా వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య భారీ విజయం సాధించడంతో మంగళవారం రాత్రి తొర్రూరు పట్టణ కేంద్రంలో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి నివాసం వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ... 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మిగతా 2లో..




## కోటి ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన ఈటల రాజేందర్

### బీజేపీ గెలుపు దేశ భవిష్యత్తుకు మలుపు..

- మల్కాజ్‌గిరి బిజెపి అభ్యర్థి ఈటెల ఘనవిజయం
- పార్లమెంట్ అభ్యర్థిగా గెలిచిన ఈటలకు ధ్రువీకరణ పత్రాన్ని అందిస్తున్న కలెక్టర్ గౌతమ్
- మల్కాజ్ గిరిని సింగపూర్ సిటీగా తయారు చేస్తా
- నా గెలుపునకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు
- మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్

ఫోకస్ న్యూస్, మల్కాజ్‌గిరి కంటోన్మెంట్-జూన్ 04:

మల్కాజ్‌గిరి పార్లమెంట్‌ను సింగపూర్ సిటీ కంటే అభివృద్ధి చేస్తానని, మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేం దర్ తెలిపారు. సార్వంత్రిక ఎన్నికలలో (99,1042 ఓట్లు) సుమారు గా కోటి ఓట్లు ఈటల రాజేందర్‌కు ప్రజలు ఓట్లు వేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డిపై 3,91,655ఓట్ల మెజారిటీతో ఈటల రాజేందర్ భారీ ఘన విజయం సాధించారు. గెలుపొందిన ఈటల రాజేందర్‌కు మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. ఈటల గెలుపు పట్ల మల్కాజ్‌గిరి ప్రాంతం లోని, ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్, కంటోన్మెంటు, మిగతా 2లో..



## భారీ మెజార్టీతో బలరాం నాయక్ విజయం



### సర్టిఫికెట్ అందజేసిన జిల్లా ఎన్నికల అధికారి అద్వైత కుమార్ సింగ్

మహబూబాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-జూన్ 04:

ఎంపీగా భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయం సాధించారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం మహబూబాబాద్ సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్‌లో గెలుపొందిన పోరిక బలరాం నాయక్‌కి సర్టిఫికెట్ అందజేశారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సహకరించిన ప్రజా ప్రతినిధులకు, రెవెన్యూ యంత్రాంగం, పోలీసు యంత్రాంగం,జిల్లా అధికారులకు వారి సిబ్బందికి, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా వారికి, ప్రజలకి పేరు పేరున ప్రత్యేక మిగతా 2లో..



# భారీ మెజార్టీతో బలరాం నాయక్ విజయం

(మొదటి పేజీ తరువాయి..)



కృతజ్ఞతలు తెలిపిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఈ కార్యక్రమంలో ఎలక్షన్ కౌంటింగ్ అబ్జర్వర్లు ఎంఎస్ గద్వి, రచిత్ రాజ్, అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్, ములుగు అడిషనల్ కలెక్టర్ శ్రీజ, ఏటూరునాగారం ఐ.టి.డి.ఏ పి.ఓ చిత్రా మిశ్రా, భద్రాచలం ఐ.టి.డి.ఏ పి.ఓ ప్రతీక్ జైన్,ఆర్డీవో అలివేలు, సిఇఒ నర్మద, మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# బంధం కన్నా స్నేహం మిన్న

- వెల్గటూరులో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నేటి ఫోకస్ న్యూస్, వెల్గటూరు-జూన్ 04:**

బంధం కన్నా స్నేహం మిన్న బంధంగా పుట్టకపోయినా అనుబంధంగా రూపుదిద్దుకొని వెల్గటూరు హై స్కూల్లో కలిసిన నాటి నుండి నేటి వరకు చెరగని బంధమే మా స్నేహం అంటున్నా వెల్గటూరు 2003-2004 పదో తరగతి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు నిన్న జరిగిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా తమతో చదువుకొని భౌతికంగా దూరమైన స్నేహితులకు నివాళులర్పిస్తూ ఇటీవల కాలంలోనే గుండెపోటుతో మృతి చెందిన మూగల రవి కుటుంబానికి ఆసరగా నిలబడి వారి కుటుంబాని ఆపదలో ఆదుకొని అండగా నిలబడ్డ వెల్గటూర్ 2003-2004 బ్యాచ్ కి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు మూగల రవి ఇద్దరి ఆడపిల్లలకు చెరో రూ 30 వేల చొప్పున పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేసి రవి కుటుంబానికి బాసటగా నిలిచారు అలాగే వారి ఆడపిల్లల చదువులకు భవిష్యత్తులో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జ్యోతి, చామంతి, హరిత, మల్లికా, పుష్పలత, వెంకటేష్, తిరుపతి, శ్రీకాంత్, అశోక్, ప్రేమ్ సాగర్, నారాయణ, సంపత్, లక్ష్మణ్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.







# కోటి ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన ఈటెల రాజేందర్





(మొదటి పేజీ తరువాయి..)

కూకట్‌పల్లి, తదితర ప్రాంతాలలో ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ... నరేంద్ర మోడీ పాలన లో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉంటారని, దేశ అభివృద్ధికి నరేంద్ర మోడీ చేసిన కృషి ఎనలేని దని, దేశ ప్రజలందరూ మరొకసారి ప్రధాని మోడీ కి పట్టం కట్టారని, తెలంగాణలో బిజెపి 8 పార్ల మెంటు స్థానాలను గెలుపొందిందాని చెప్పారు. ఎవరికి ఏ చిన్న సమస్య వచ్చినా ప్రజల పక్షాన ఉంటానని, పార్లమెంటు సెగ్మెంట్ లోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయుటకు నిరంతరం కృషి చేస్తానని అన్నారు. నా గెలుపుకు సహకరించిన బిజెపి కేంద్ర రాష్ట్ర అగ్ర నాయకత్వానికి, పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలకు ప్రతి ఒక్కరికి ఈటెల రాజేందర్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు

(మొదటి పేజీ తరువాయి..)

నియోజకవర్గం ప్రజలు అండగా నిలిచారని తెలిపారు. అదే స్ఫూర్తితో ఎంపీ అభ్యర్థి కడియం కావ్యకు అండగా నిలిచి వరంగల్ పార్లమెంటు పాలకుర్తి నియోజకవర్గం ప్రత్యేక గుర్తింపుని తీసుకొచ్చారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజలు పెట్టుకున్న నమ్మకమే కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించారన్నారు. అదేవిధంగా నేడు వెలువడే వరంగల్ ఖమ్మం నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు కూడా ఇదేవిధంగా రాబోతున్నాయని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీకి సుమారుగా 40,000 భారీ మెజారిటీ అందించడం, నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు..అసెంబ్లీ ఎన్నికలు పార్లమెంట్ ఎన్నికలను స్ఫూర్తిగా తీసుకొని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ సత్త చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# పవన్ కళ్యాణ్ విజయాన్ని సెలబ్రేట్ చేసుకున్న ఫ్యాన్స్

**కుక్కడం, (నేటి ఫోకస్‌న్యూస్)-జూన్ 04:**

మాడుగులపల్లి మండలం కుక్కడం గ్రామంలో జనసేన అధినేత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పిఠాపురంలో లక్ష మెజారిటీతో ఘన విజయం సాధించిన సందర్భంగా కుక్కడం గ్రామంలోని పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ కేక్ కటింగ్ చేసి విజయాన్ని సెలబ్రేషన్స్ చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో




నకిరేకంటి వేణు, బొంగర్ల సుధాకర్, గుడుగుంట్ల శ్రావణ్ కుమార్, నకిరేకంటి జానయ్య, నూకపంగా శ్రవణ్, బొంగర్ల ఎల్లయ్య, చక్రపాణి, శ్రవణ్, యస్.కె సోహెల్, కోదాటి సాయి తదితరులు పాల్గొన్నారు.



# రఘువీర్‌రెడ్డి గెలుపుపై హర్షం

- వ్యక్తం చేసిన మండల పార్టీ అధ్యక్షుడు మాలికాంతారెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్, వేములపల్లి జూన్ 04:**

2024 భారతదేశ సార్వత్రిక లోక్ సభ ఎన్నికలలో కుందూరు రఘువీర్ రెడ్డి నల్లగొండ పార్లమెంటు స్థానం నుండి దేశంలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందడంపై హర్షం వ్యక్తం చేస్తూ వేములపల్లి మండల పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఈటల గెలుపు పట్ల ఓల్డ్ బోయిన్‌పల్లిలో ఘనంగా సంబరాలు

**ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్‌పల్లి కంటోన్మెంట్-జూన్ 04:**

మల్కాజ్ గిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపు పట్ల, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లోని బిజెపి నాయకులు ఘనంగా బాణసంచా కాల్చి, సంబరాలు చేసుకున్నామని, మేడ్చల్ జిల్లా ఎస్సీ మోర్చా జగదీష్ బాబు తెలిపారు. గతంలో మల్కాజ్ గిరి పార్లమెంటు అభివృద్ధిలో వెనుకబడిందని ఈటెల రాజేందర్ సహకారంతో మల్కాజ్ గిరి పార్లమెంటు లోని అని నియోజకవర్గలు ఎంతో అభివృద్ధి జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు పప్పు పటేల్, డివిజన్ అధ్యక్షుడు సంతోష్ గౌడ్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు స్వీట్స్ పంపిణీ చేసి, ఘనంగా సంబరాలు చేసుకున్నారు.





# 'రుద్రయోగి' పోస్టర్ ఆవిష్కరణ



**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్, 04 జూన్:**

ఏబిఆర్ స్టార్ ప్రొడక్షన్ ఆద్వర్యంలో జాన్ మార్క్ దర్శకత్వంలో శ్రీ రాజ రాజేశ్వర ప్రసెంట్స్ సమక్షంలో రుద్రయోగి సినిమా చిత్రం షూటింగ్ ప్రారంభం కానున్న సందర్భంగా బోడుప్పల్ లోని ఎబిఆర్ స్టార్ ప్రొడక్షన్ హౌస్ నందు పూజ కార్యక్రమం నిర్వహించి సినిమా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సినిమా ప్రొడ్యూసర్ తిప్పని సంపత్ కుమార్,రాచకొండ పోలీస్ కమిషనరేట్ అకౌంట్స్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్,టీజీ 24 టివి సీఈవో మహ్మద్ యాసిఫ్ పాషా,వంశి హోలిస్టిక్ సెంటర్ చైర్మన్ డా.ఎం వంశి కృష్ణ,సినీ నటి శాంతి ప్రియ హాజరయ్యి సినిమా పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ రుద్రయోగీ సినిమా ఒక మంచి కాన్సెప్ట్ తో ముందుకు వస్తుందని తెలిపారు. కొత్త వారికి అవకాశం కల్పిస్తూ ఎందరో నూతన నటి నటులను ప్రోత్సహిస్తున్నందుకు ప్రొడ్యూసర్ సంపత్ , డైరెక్టర్ జాన్ మార్క్‌ను అభినందించారు. సినిమా ప్రారంభం నాటి నుండి థియేటర్లకు వచ్చేవరకు అంతా సాఫీగా జరిగి ప్రేక్షకుల మదిలో నిలిచి పోయేలా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేఘన డ్రెస్ ప్యాలెస్ అధినేత, కో డైరెక్టర్ హేమంత్ కుమార్,మ్యూజిక్ డైరక్టర్ శ్యామ్ దళ్లి,స్క్రిప్ట్ రైటర్ సందీప్,ఆర్టిస్ట్ బబ్బు గౌడ్,కొరియో గ్రాఫర్ ఇస్మాయిల్, డిజైనర్ కార్తికేయ,హీరో భరత్ రెడ్డి,హిరోయిన్ మానస తదితరులు పాల్గొన్నారు.



# మిర్యాలగూడలో రఘువీర్‌రెడ్డి విజయోత్సవ ర్యాలీ


- ఎమ్మెల్యే తనయుడి జన్మదిన వేడుకలో పాల్గొన్న యమ్.పి రఘువీర్ రెడ్డి, సాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి





**మిర్యాలగూడ, (నేటి ఫోకస్ న్యూస్)-జూన్ 04:**

నల్గొండ పార్లమెంట్ ఎంపీగా కుందూరు రఘువీర్ రెడ్డి అఖండ విజయం సాధించిన సందర్భంగా మిర్యాల గూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వ ర్యంలో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న నల్గొండ ఎం.పీ కుందూరు రఘువీర్ రెడ్డి మరియు నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి విజయోత్సవ ర్యాలీ అనంతరం యమ్.యల్.ఏ బత్తుల లక్ష్మారెడ్డి తనయులు యువ నాయకులు బత్తుల సాయి ప్రసన్న జన్మదిన వేడుకల్లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో 63 వేల మెజారిటీ ఇచ్చిన ప్రతిఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకుడికి, కార్యకర్తలకు, అభిమానులకు బి.యల్.ఆర్ బ్రదర్స్ కి మా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి.యల్.ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# అఖండ మెజార్టీతో గెలిపించిన నాగర్ కర్నూల్ ప్రజలకు రుణపడి ఉంటా..

- నాగర్ కర్నూల్ నాకు దేవాలయం లాంటిది.. ప్రజలే నా దేవుళ్ళు..
- సీఎం రేవంత్ రెడ్డి, అధిష్టానంకు కృతజ్ఞతలు తెలిపిన మల్లు రవి
- ప్రజల సేవకుడిని... జీతగాడిని
- నాకు సెకండ్ పోటీగా నిలిచిన బిజెపి అభ్యర్థి భరత్ ను అభినందించిన డాక్టర్ మల్లు రవి
- నాగర్ కర్నూల్ ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తా
- కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా గెలిచిన మల్లు రవి






**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్, జూన్ 04:**

నాగర్ కర్నూల్ పార్లమెంటు ప్రజలు నన్ను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజానీకానికి నా రాజకీయ జీవితం మీతోనే అంకితమై రుణపడి ఉంటానని విజయోత్సవ సందర్భంగా విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎన్నికల కౌంటింగ్ అనంతరం ఎంపి అభ్యర్థి మాట్లాడుతూ.... నాగర్ కర్నూల్ నాకు దేవాలయం అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంటులో ప్రజలందరూ నాకు దేవుళ్ళతో సమానమని తెలిపారు. నా రాజకీయ జీవితంలో ఎన్నో గెలుపు ఓటమిలను చవిచూశానన్నారు. ఎంపీ, ఎమ్మెల్యేగా ఓడిపోవడం గెలుపు ఓటమిలో సహజమేనని, ఒక నాయకుడిగా ఎప్పుడూ కూడా ఓడిపోకూడదని ఈ సందర్భంగా తెలిపారు. నామీద పూర్తి నమ్మకంతో హై కమాండ్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రుల బృందానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా నాగర్ కర్నూలు జిల్లాలో ఉన్న మా ఎమ్మెల్యేలు ప్రతి ఒక్కరూ నా గెలుపు కోసం ఎంతో కృషి చేశారని వారికి ఎప్పుడు నేను ఎన్నంటే ఉండి అభివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు. నాగర్ కర్నూల్ ప్రజల సేవకుడిగా.... ఒక జీతగాడిగా పనులు చేసి పెడతానని అన్నారు. నాగర్కర్నూల్ అభివృద్ధి కోసం రాజ్యసభలో మాట్లాడి అభివృద్ధి కోసం నిధులు తీసుకురావడానికి నా వంతు కృషిచేసి ప్రజలకు సేవలు అందిస్తానని తెలిపారు. మీరు నా గెలుపు కోసం ప్రతి ఒక్కరు అహర్నిశలు కష్టపడి 94,361 అత్యధిక మెజార్టీతో గెలిపించిన నా ప్రజానీకానికి ఎప్పుడు రుణపడి ఉంటానని విలేకరుల సమావేశంలో తెలిపాడు. నాకు రెండో స్థానం లో నిలిచి గెలుపు కోసం పోటికి వచ్చిన బిజెపి పార్టీ నుండి యువ నాయకుడు పోతుగంటి భరత్ ప్రసాద్ ను, అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ మూడో స్థానంలో నిలిచిన అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లను ఎంపీ అభ్యర్థి డాక్టర్





మల్లురవి అభినందించారు. నాకు రాజకీయ అనుభవం ఎంతో ఉన్నప్పటికీ ఇంకా ఏదో సాధించి ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం నాలో మరింత రెట్టింపు పెరిగిందన్నారు. రెండుసార్లు ఎంపీగా, ఒకసారి ఎమ్మెల్యేగా గెలవడం జరిగిందన్నారు. ప్రతిపక్షంలో ఉండి ప్రజలకు దగ్గర ఉండే ప్రజా సమస్యల కోసం ముందున్నానని తెలిపారు. ఏది ఏమైనప్పటికీ ఆగర్కర్నూల్ పార్లమెంటు ప్రజలను దేవుళ్లతో సమానంగా చూస్తానని తెలిపారు. తధానంతరం ఎంపీ అభ్యర్థి మల్లురవి గెలుపుతో పార్టీ శ్రేణులు మరింత ఉత్సాహాన్ని నింపడం పట్ల పార్టీ అగ్ర నేతలు, కార్యకర్తలు, యువకులు, మహిళలు, పెద్ద ఎత్తున ఆయా జిల్లాలో బాణ సంచా పేలుస్తూ ర్యాలీ నిర్వహించి సంబరాలు చేసుకున్నారు.

# లోక్‌సభ ఎన్నికల్లో దేశ్‌కి నేతకు దిక్కు లేకుండా పోయింది

- బిఆర్ఎస్ పార్టీకి నూకలు చెల్లాయి
- ఎంపీ ఎన్నికలలో ఒక్క సీటు సాధించలేని బిఆర్ఎస్‌ని
- 100అడుగుల లోతులో బొంద పెట్టాం



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

దేశ్ కి నేత తానే అవుతానని కేంద్రంలో చక్రం తిప్పి కాంగ్రెస్ పార్టీని ఓడిస్తానని ప్రగల్బాలు పలికిన తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నేడు రాష్ట్రంలో దిక్కులేకుండా పోయిందని ఎమ్మెల్యే విమర్శించారు. మంగళవారం నిర్వహించిన నాగర్ కర్నూల్ ఎంపీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో బిఆర్ఎస్ పార్టీకి ఒక్కటంటే ఒక్క సీటు కూడా దక్కలేదని తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ పార్టీని 100 అడుగుల లోతులో తీసి బొంద పెట్టారని ఇకపై తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ కంటికి కూడా కనిపించదని పేర్కొన్నారు. ఎంపీ ఎన్నికల ఓట్ల లెక్కింపు అనంతరం డాక్టర్ మల్లు రవి విజయాన్ని పురస్కరించుకొని వనపర్తి రాజీవ్ గాంధీ చౌరస్తాలో మంగళవారం సాయంకాలం ఏర్పాటుచేసిన కృతజ్ఞత సభలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ పట్ల నిర్లక్ష్యపు మాటలు మాట్లాడిన వనపర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో సైతం నైతికంగా కాంగ్రెస్ పార్టీని విజయం సాధించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎమ్మెల్యేలైన నాకు వ్యతిరేకంగా పనిచేసిన ఇంటి దొంగల మాయ మాటలు నమ్మకుండా కాంగ్రెస్ పార్టీకి అమూల్యమైన ఓట్లు వేసి డాక్టర్ మల్లు రవిని ఎంపీగా గెలిపించిన వనపర్తి నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వనపర్తి ఎమ్మెల్యేకు మంచి పేరు రాకూడదని లేనిపోని ఆరోపణలు చేసినంతమాత్రాన వనపర్తి ప్రజలు నమ్మబోరని ఎమ్మెల్యే మేఘ రెడ్డిని దీవించేందుకు ఆశీర్వదించేందుకు మేము ఎల్లవేళలా తోడు ఉంటామని నాగర్కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లు రవిని గెలిపించి నిరూపించారని ఆయన పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గం ఎవరి తాత సొత్తు కాదని, తన తాతలు, తండ్రులు ఎవరు కూడా ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు కాలేదని కేవలం వనపర్తి ప్రజలు ఆశీర్వదించి ఈ ఎమ్మెల్యే పదవిని ఇచ్చారని ఆయన అన్నారు. నేను నా తర్వాత నా ఇంటి వాళ్ళు అంటూ వారసత్వపు రాజకీయాలు చేసేందుకు వనపర్తి నియోజకవర్గ ప్రజలు మీకేం పట్టాలు రాసి ఇవ్వలేదని ఆయన విమర్శించారు. వనపర్తి ప్రజలు మార్పు కోరుకున్నారని అలాంటి మార్పును చేసి నిరూపిస్తానని ఆయన అన్నారు.

అక్షింతలను అడ్డుపెట్టుకొని దేవుడి పేరు చెప్పి రాజకీయాలు చేసే బిజెపి పార్టీకి రామ మందిరం నిర్మించిన అయోధ్యలోనే పరాజయం ఎదురైందని బిజెపి అభ్యర్థిపై 45 వేల మెజారిటీతో ఇతర పార్టీకి చెందిన అభ్యర్థి గెలుపొందారని ఆయన అన్నారు. భారతీయ జనతా పార్టీకి వచ్చిన ఓట్లన్నీ దేవుడు శ్రీరాముడివేనని బిజెపి పార్టీవి కాదని ఆయన అన్నారు. లోకల్ బాడీ ఎన్నికలలో బిజెపి ఒక్క సీటు కూడా గెలవలేదని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర ఏదైతే ఉందో దాని కృషి ఫలితమే నేడు ఇండియా కూటమికి వచ్చిన సీట్లని ఎమ్మెల్యే పేర్కొన్నారు. డాక్టర్ మల్లు రవి ఎంపీగా ఎన్నికై క్యాబినెట్ మంత్రి అవుతారని దాంతో వనపర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకునేందుకు సంపూర్ణ అవకాశాలు ఉన్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించిన వనపర్తి నియోజకవర్గ ప్రజలందరికీ డాక్టర్ మల్లు రవి తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో శంకర్ ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ మహేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ పట్టణ కౌన్సిలర్ వెంకటేష్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, ధనలక్ష్మి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.